


# 5డి మోనోగ్రామింగ్

*మీరు కనుక 5డి మోనోగ్రామ్ ని తయారుచేయటం ఎలాగో నేర్చుకోవాలనుకుంటే ఈ స్టెప్ బై స్టెప్ టుటోరియల్ మీకోసమే.*

**కావాల్సిన మెటీరియల్**

ఒక ల్యాప్ టాప్ లేదా పిసి
ఉషా జనోమ్ ఆర్టిస్టిక్ డిజిటైజర్ ఫుల్ వెర్షన్ సాఫ్ట్ వేర్
ఎస్ క్యూ 14 బి హూప్
హూప్ కంటే రెండు అంగుళాల పెద్దదైన ఫ్యాబ్రిక్
పేపర్ ఫ్యూజింగ్
ఇంకా సిల్క్ దారం








ఆర్టిస్టిక్ డిజిటైజర్ ఫుల్ వెర్షన్ సాఫ్ట్ వేర్ ని ఓపెన్ చేయండి. మనం ఈ ప్రాజెక్ట్ కోసం ఉషా జనోమ్ మెమరీ క్రాఫ్ట్ 550 ఈ ని ఉపయోగిస్తున్నాం. ఇక్కడ చూపిస్తున్నట్టుగా మెషిన్ ఐకాన్ మీద క్లిక్ చేసి డ్రాప్ డౌన్ మెనూ నుంచి ఎంసి 550ఈ ని ఎంపిక చేసుకోండి. ఈ ప్రాజెక్ట్ కోసం మనం ఉపయోగించే హూప్ ఎస్.క్యూ 14 బి. అలాగే దాన్ని ఎంపిక చేసుకోండి.






ఎంపిక చేసుకున్నాక క్రియేట్ న్యూ ఐకాన్ మీద క్లిక్ చేయండి. మీ డిజిటల్ వర్క్ ప్లేస్ ఇప్పుడు సిద్ధమైంది. మొత్తం హూప్ ని చూడ్డానికి జూమ్ అవుట్ చేసుకోండి. హూప్ పేరు ఎప్పుడూ అడుగున కనిపిస్తూ ఉంటుంది.





టూల్ బార్ లో ఎడమవైపు ఉన్న లెటరింగ్ ఐకాన్ ని ఎంపిక చేసుకోవాలి. ఒక టెక్స్ట్ పాప్ అప్ బాక్స్ కనిపిస్తుంది. ఆ టెక్స్ట్ బాక్స్ లో, మీకు నచ్చిన టెక్స్ట్ ని టైప్ చేయండి. ఈ ప్రాజెక్ట్ కోసం మనం కే.ఎస్ అక్షరాలను ఉపయోగిస్తున్నాం. ఇప్పుడు రంగు మార్చుదాం. టెక్స్ట్ మీద క్లిక్ చేసి, బాగా కుడివైపు ఉన్న కలర్స్ టాబ్స్ నుంచి మీకు నచ్చిన రంగుని ఎంపిక చేసుకోండి. మనం ఎరుపుని ఉపయోగిస్తున్నాం.








అలాగే ఫాంట్ సైజ్ బాక్స్ లో వాల్యూస్ ని మార్చటం ద్వారా ఫాంట్ సైజ్ ని పెంచుకోవచ్చు, తగ్గించుకోవచ్చు. మనం 100 ని ఎంపిక చేసుకున్నాం. ఇక్కడ మీరే చూస్తున్నారుగా, ఎస్ ఎంబ్రాయిడరీ ఏరియా బయట ఉంది. మనం విడివిడిగా అక్షరాలను ఎంచుకోవచ్చు, వాటిని మనకుఇష్టమైన చోట పెట్టుకోవచ్చు.




ఇప్పుడు ప్రాపర్టీస్ ని చూద్దాం. మన 5డి మోనోగ్రామింగ్ కి శాటిన్ ఫినిష్ కావాలి. ఫిల్ టాబ్ లో, శాటిన్ ఐకాన్ ని ఎంపిక చేసుకోండి.







ఇప్పుడు ఈ మోనోగ్రామ్ కి 5డి ఫినిష్ ఇద్దాం. ప్రాపర్టీస్ లో స్క్రోల్ డౌన్ చేస్తూ ఉండండి, మీకు అండర్ లే కనిపించేంత వరకు అలా చేయండి. అండర్ లే ని చెక్ చేయండి. దాని పక్కన ఉన్న బాక్స్ మీద క్లిక్ చేయండి, రకరకాల స్టిచ్ అండర్ లేస్ తో మెనూ పాప్ అప్ అవుతుంది. మనం 5డి ఆప్షన్ ని ఎంచుకోబోతున్నాం. ఇది మన మోనోగ్రామ్ ని మెరుగైన ఎఫెక్ట్ ఇంకా డెప్త్ ని ఇస్తుంది.

డ్రాప్ డౌన్ మేనూ నుండి మనకి ఇష్టమైన ఫాంట్ ని ఎంచుకోవటం ద్వారా, మనం ఫాంట్ టైప్ ని కూడా మార్చుకోవచ్చు. ఇక డిజైన్ మీకు నచ్చినట్లైతే, దాన్ని మన ఉషా జనోమ్ మెమరీ క్రాఫ్ట్ 550 ఈ కి పంపండి. మెషిన్ ఐకాన్ మీద క్లిక్ చేయండి.











మెషిన్ కి ఫైల్ ని పంపటానికి మనకి రెండు వేర్వేరు మోడ్స్ కనిపిస్తున్నాయి. మనం ఇప్పుడు కేబుల్ కనెక్షన్ మోడ్ ని ఉపయోగించబోతున్నాం. యు.ఎస్.బి కేబుల్ ని మెషిన్ కి కనెక్ట్ చేయండి, ఇంకోవైపుని మీ ల్యాప్ టాప్ లేదా పిసికి కనెక్ట్ చేయండి. ఇప్పుడు కేబుల్ కనక్షన్ మీద క్లిక్ చేయండి.







ఒక పాప్ అప్ బాక్స్ కనిపిస్తుంది. బిల్ట్ ఇన్ ఫోల్డర్ ఓపెన్ చేయండి, ఈ ఎంబిఎఫ్ ఫోల్డర్ తర్వాత కంప్యూటర్ కి, సూయింగ్ మెషిన్ ఐకాన్ మధ్యలో ఉన్న యారో మీద క్లిక్ చేయండి. అంతే. మీ డిజైన్ ఇప్పుడు మెషిన్ కి ట్రాన్స్‌ఫర్ అయ్యింది.













ల్యాప్ టాప్ ని పక్కన పెట్టి ఇక ఫ్యాబ్రిక్ మీద పని చేయటం మొదలుపెడదాం. సమయం ఆదా చేయటానికి మనం ప్రీ ఫ్యూజ్డ్ ఫ్యాబ్రిక్ ని ఉపయోగిస్తున్నాం. మధ్యలోంచి ఫ్యాబ్రిక్ ని మడతపెట్టాలి, ముందు పొడవు ప్రకారం, దాన్ని మడుచుకోవాలి. ఆ తర్వాత వెడల్పు ప్రకారం చేసి మడుచుకోవాలి. సెంటర్ మార్కింగ్ కోసం మనం ఇది చేస్తున్నాం, ఇది హూప్ మీద ఇన్నర్ మార్కింగ్స్ ని మ్యాచ్ చేసుకోవటానికి, హూప్ మీద ఫ్యాబ్రిక్ ని సరిగ్గా జోడించటానికి ఉపయోగపడుతుంది. ఇన్నర్ హూప్ ని తొలగించాలి. స్క్రూని వదులు చేయండి. ఇప్పుడు ఫ్యాబ్రిక్ ని అవుటర్ హూప్ మీద పెట్టుకోండి. ఇప్పుడు ఇన్నర్ హూప్ ని ఫ్యాబ్రిక్ మీద పెట్టండి, హూప్ మీద ఉన్న ఇన్నర్ మార్కింగ్స్ తో క్రీజ్ లైన్స్ ని సరిచేసుకోండి. ఫ్యాబ్రిక్ ని బయటికి లాగి అది బిగుతుగా ఉందా అని చూసుకోండి. అన్నీ కదలకుండా ఉండటానికి స్క్రూని బిగుతు చేయండి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా మెషిన్ కి హూప్ ని ఎటాచ్ చేయండి.








ఇప్పుడు మెషిన్ డిస్ ప్లే మీద పని చేద్దాం.ఈ ఎంబిఎఫ్ ఫోల్డర్ అనుసరించి, ఫోల్డర్ ఐకాన్ మీద స్టైలస్ క్లిక్ చేయండి. మీరు చూస్తున్నట్టుగా డిజైన్ ఇప్పటికే మెషిన్ లో అప్ డేట్ అయ్యింది. డిజైన్ ని సెలక్ట్ చేసుకోవాలి. ఒక వార్నింగ్ మెసేజ్ కనిపిస్తుంది. ఓకే మీద క్లిక్ చేయండి.




ఈ డిజైన్ వివరాలను చూద్దాం. ఇంతకుముందు చెప్పినట్టుగా హూప్ సైజ్ 140x140 ఎంఎం ఉండాలి. ఎంబ్రాయిడరీ సైజ్ 123x76 ఎంఎం. మెషిన్ స్పీడ్ లేదా నిముషానికి పడే కుట్లు 860 ఉన్నాయి. మన మోనోగ్రామ్ ఒక్క ఎర్ర రంగుని మాత్రమే ఉపయోగిస్తోంది. మొత్తం డిజైన్ కి 379 నిముషాలు పడతాయి. కుట్లు సంఖ్య ఈ అడుగున కనిపిస్తుంది. చివరి వరుసలో రంగులు కనిపిస్తాయి, అది మన డిజైన్ ప్రకారం మెషిన్ సూచించినది.










మెషిన్ మీద లాక్ ఐకాన్ ని ప్రెస్ చేయటం ద్వారా మెషిన్ ని లాక్ చేయండి. ఇక్కడ చూపిస్తున్నటుగా మెషిన్ ని త్రెడ్ చేయాలి. మళ్ళీ మెషిన్ ని అన్ లాక్ చేయటానికి లాక్ ఐకాన్ మీద క్లిక్ చేయాలి. అలా చేసిన తర్వాత, స్టార్ట్ ప్రెస్ చేసి మెషిన్ చేత మ్యాజిక్ చేయించండి. మెమరీ క్రాఫ్ట్ కుట్టు మెషిన్ల శ్రేణి ఫ్యాబ్రిక్ మీద ఖచ్చితమైన ఎంబ్రాయిడరీస్, మోనోగ్రామ్స్, పెయింట్స్ ఇంకా ఫోటో కుట్లు వేస్తూ మిమ్మల్ని ఆశ్చర్యంలో ముంచెత్తుతాయి.

అద్భుతంగా ఉందికదా.  5 పొరల దారాల ద్వారా క్రియేట్ అయిన డెప్త్ మోనోగ్రామ్ ని మరొక స్థాయికి తీసుకువెళ్తుంది.

ఉషా జనోమ్ మెమరీ క్రాఫ్ట్ 550 ఈ ఎంబ్రాయిడరీని తమాషాగా, సులభంగా చేస్తుంది, పైగా హోమ్ బిజినెసెస్ కి ఇంకా బోటిక్స్ కి ఇది చక్కగా ఉంటుంది.

